18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
26 నవంబర్ 2024 మంగళవారం పేజీలు : 10

## ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచొద్దు : కలెక్టర్ గౌతం పోట్రు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః ప్రజల సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సంబందిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి



మిగతా 3లో

ప్రజావాణిలో పాల్గొన్న కలెక్టర్ గౌతం పోట్రూ, అధికారులు

### మున్సిపాలిటీ ఏర్పాటుతో గ్రామీణ ప్రజలు

# ఉపాధి కోల్పోతారు

- పేద ప్రజలపై పన్నుల భారం
- ఎవరి స్వార్థం కొరకు మున్సిపాలిటీ నిర్ణయం
- ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలి
- ఫోర్త్ సిటీ నా... ఫార్మసిటీ నా ...
- నలువైపుల నుండి రోడ్లు ఉండగా కొత్తగా రోడ్డు ఎందుకు
- ప్రజలకు ఏమి చేశారని సంబరాలు
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 24): కందుకూరు మండలంలోని 16 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటిగా ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య, దీనితో పేద ప్రజలు ఉపాధి కోల్పోయి, పన్నుల భారం పడుతుందని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం కందుకూరు మండల కేంద్రం సామ నర్సింహారెడ్డి పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సబితారెడ్డి మాట్లాడుతూ...మండలంలో ఒక వైపు భూములు కోల్పోయి ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వ మున్సిపాలిటి ఏర్పాటు దుర్మార్గమైన ఆలోచన అని,మున్సిపాలిటి ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది అనుకుంటే, గత 10 సంత్సరాలలో కేసీఆర్ హయంలో మున్సిపాటిటీకు దీటుగా గ్రామ పంచాయతీలు అభివృద్ధి సాధించాయని తెలిపారు.ఒక్కో గ్రామానికి 20 కిలోమీటర్లు దూరం ఉన్న గ్రామాలను మున్సిపాలిటి పరిధిలోకి తీసుకరావడం అవగాహన రాహిత్యం అని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతో మంది పేద ప్రజలు

మిగతా 2లో



ఎండిన మొక్కలు

### నర్సరీలోనే

# ఎండు ముఖం

- మొక్కలు నాటేందుకు అధికారులు అలసత్వం
- వృధా అవుతున్న ప్రజాధనం
- నవాబ్‌పేట్ మండలం చిట్టి గిద్దా గ్రామ నర్సరీలో ఈ ఘటన
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

నవాబ్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః మొక్కలు నాటడంలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. పచ్చగా కళకళలాడాల్సిన మొక్కలు నర్సరీలో జీవం కోల్పోయి ఎండు ముఖం పడుతున్నాయి. తద్వారా ప్రజాధనం వృథా అవుతోంది.వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలం చిట్టిగిద్ద గ్రామ పరిసర ప్రాంతంలో రహదారి పక్కనే ఉన్న నర్సరీని అధికారులు ఏమాత్రం లెక్క చేయడం లేదని గ్రామస్తులు విమర్శలు చేస్తున్నారు.హరితహారం కార్యక్రమ నిర్వహణకు ప్రభుత్వం ఒక్కో ఒక్కో మండలానికి సుమారు

మిగతా 3లో

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

### ప్రజావాణికి 113 దరఖాస్తులు

### : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, వేంజర్‌న్యూాన్(నవంబర్25): ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఆయన జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి లతో కలిసి స్వీకరించారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో మొత్తం (113) దరఖాస్తులు రాగా, ఇతర సమస్యలకు సంబంధించిన్న ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు.

వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్ డి ఓ వాసు చంద్ర , జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### మైనర్ బాలికపై

# అత్యాచారయత్నం

### చేసిన వ్యక్తికి 20 ఏళ్లు జైలు శిక్ష



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 25): మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేసిన వ్యక్తికి 20 ఏళ్లు కారాగార శిక్ష, 25 వేల రూపాయలు జరిమానా విధించిన సంఘటన యాచారం మండల పరిధిలోని గడ్డ మల్లయ్య గూడ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. సీఐ నరసింహ రావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి,

మిగతా 2లో

## మున్సిపాలిటీ ఏర్పాటుతో గ్రామీణ ప్రజలు ఉపాధి కోల్పోతారు

మొదటిపేజీ తరువాయి... ఉపాధి పొందుతున్నారని, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రావని, ఇంటి పున్నులు సంవత్సరానికి 15 వేల వరకు చెల్లించాల్సి ఉంటుందని, ఎల్ఆర్ఎస్ కట్టుకోవాలని, మిషన్ భగీరథ ద్వారా ఉచితం అందే మంచి నీరుకు పన్ను చెల్లింపు ప్రజలు భారంగా తయారు అవుతుందన్నారు. మున్సిపాలిటిగా నిర్ణయం తీసుకోవడం మీరు కొన్న ఆస్తుల విలువలు పెంచుకోవడానికే తప్ప ప్రజలకు ప్రయోజనం ఉండదని ఆరోపించారు. రాష్ట్రంలో చేవేళ్ల, మహేశ్వరం, కందుకూరు మున్సిపాటీలుగా ఏర్పాటు అభివృద్ధి కుంటుపడుతాయే కాని మా పైన కోపం ప్రజలపై చూపించవద్దని సబితారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## మైనర్ బాలికపై అత్యాచారయత్నం

మొదటిపేజీ తరువాయి...

మండల పరిధిలోని గడ్డ మల్లయ్య గూడ గ్రామానికి చెందిన వరికుప్పల మహేష్ (25) సరిగా కంటి చూపు లేని వ్యక్తి, గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. 13 మార్చ్ 2024 సాయంత్రం నాలుగున్నర గంటల ప్రాంతంలో, అదే గ్రామానికి చెందిన ఇంటి పక్కల ఉన్న ఐదు సంవత్సరాల బాలికను ఒంటరిగా ఉన్నది అని గమనించి, మాయ మాటలు చెప్పి అత్యాచార యాత్నం చేయబోయాడు. భయభ్రాంతులకు గురైన బాలిక కేకలు వేయడంతో స్థానికులు కాపాడారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు సోమవారం స్పెషల్ సెషన్ జడ్జ్ హరీష, పోక్సో ఆక్ట్ ప్రకారం నిందితుడికి 20 ఏళ్లు కఠిన కారాగార శిక్ష, 25 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. కేసులో అడిషనల్ పీపీ అరుణ్ కుమార్, బదిలీపై వెళ్లిన యాచారం ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్, కానిస్టేబుల్స్ తదితరులు ఈ విషయంపై సమగ్రవంతంగా విచారణ జరిపారు.

### శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి

## నూతన దేవాలయ నిర్మాణానికి

### భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( నవంబర్ 25) :తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు గ్రామంలో సోమవారం శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన దేవాలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం జరుగుతుందని అన్నారు.ఆలయ నిర్మాణానికి పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరి తమవంతు భాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కౌశిక ఐలయ్య, కౌన్సిలర్లు వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, నక్క శివలింగం గౌడ్, కాకుమాను సునీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్ రెడ్డి యాదిరెడ్డి, అభిషేక్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, మేతరి దర్శన్, పుల్ల గుర్రం విజయానంద్ రెడ్డి ,కుంట గోపాల్ రెడ్డి, గుండా ధనరాజ్, నక్క శ్రీనివాస్ గౌడ్, నక్క రమేష్ గౌడ్, రాగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



### ఓటరు జాబితా ముసాయిదాపై

# నేడు రాజకీయపార్టీలకు సమావేశం

### – ఆమనగల్లు ఎంపిడిఓ కుసుమమాధూరి



ఆమనగల్లు, మేజర్న్యూస్ (నవంబర్ 25):మండలంలోని 13 గ్రామపంచాయతిలకు సంబంధించిన ఓటరుజాబితా ముసాయిదాపై మంగళవారం అన్ని రాజకీయపార్టీల నాయకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆమనగల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధూరి తెలిపారు. స్థానిక మండలపరిషత్ సమావేశభవనంలో మధ్యాహ్నం 3గంటలకు నిర్వహించే ఈ సమావేశంలో అన్ని గ్రామపంచాయతిలలో వార్డుల వారీగా ప్రదర్శించిన ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని ఎంపిడిఓ తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని రాజకీయపార్టీల నాయకులు సకాలంలో హాజరుకావాలని ఎంపిడిఓ కుసుమమాధూరి కోరారు.

**నేడు కోనాపూర్‌కు ఎమ్మెల్యే కసిరెడ్డి రాక**

ఆమనగల్లు మండలంలోని కోనాపూర్ గ్రామంలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రానున్నట్లు ఎంపిడిఓ కుసుమమాధురి తెలిపారు. ఈ మేరకు ఉదయం 10 గంటలకు మన ఊరిలో – మన పనులు అనే అంశంపై గొర్రెలు, మేకల రుణాలు పొందిన స్వయం సహాయక మహిళా గ్రూపుల సభ్యురాండ్లకు మహత్మాగాంధీ జాతీయ గ్రామిణ ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన క్యాటల్‌షెడ్ నిర్మాణానికి సంబంధించిన పనులను ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామపంచాయతి పారిశుద్ధ్య కార్మికులకు సత్కార కార్యక్రమం నిర్వహించి గ్రామంలో ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆమనగల్లు మండల పరిషత్ సమావేశపు హాలులో ప్రజాపాలన విజయోత్సవాలపై సమన్వయ సమావేశం ఏర్పాటుచేయడం జరుగుతుందని ఆమె వివరించారు.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి హాజరై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేయడం జరుగుతుందని ఎంపిడిఓ కుసుమమాధూరి తెలిపారు.

# క్రీడల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి

### : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.




తుర్కయంజాల్,మేజర్ న్యూస్,(నవంబర్ 25) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్రస్థాయి జిల్లా 68వ మహిళ అండర్ 19 కబడ్డీ 2024-25 పోటీల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని క్రీడలను ప్రోత్సహిస్తున్నారని, క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్రాన్నికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఎస్ జి ఎఫ్ బిల్లులను త్వరలో విడుదల చేయిస్తామని ఆయన తెలిపారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పాటును అందిస్తాయని అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో క్రీడలు ఆడేందుకు త్వరలో స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి పొందిన రంగారెడ్డి జిల్లా టీంకు 20వేల రూపాయలను, ద్వితీయ బహుమతి గెలుచుకున్న నల్గొండ జిల్లా టీంకు పదివేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కొత్త కురుమ కార్తీక్, ఎస్ జి ఎఫ్ స్టేట్ సెక్రటరీ రామ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డి ఐ ఈ ఓ యన్న్య నాయక్, రంగారెడ్డి జిల్లా ఎస్ జి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బీక్య నాయక్, టోర్నమెంట్ కన్వీనర్ వి.శ్రీనివాస్ నాయక్, ఇంజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయత్ రామ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.




# సమగ్ర కుటుంబ సర్వే 95శాతం పూర్తి

- 100 శాతం పూర్తి చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి
- అబ్దుల్లాపూర్‌మెట్ ఎంపీడీవో శ్రీవాణి.



అబ్దుల్లాపూర్‌మెట్, నవంబర్25: అబ్దుల్లాపూర్‌మెట్ మండల పరిధిలో సమగ్ర కుటుంబ సర్వే 95శాతం పూర్తయిందని ఎంపీడీవో యూ శ్రీవాణి తెలిపారు. మండల పరిధి బ్రిలియంట్ కాలేజీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో శ్రీవాణి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సమగ్ర కుటుంబ సర్వే మండల పరిధిలో ఈనెల తొమ్మిదవ తేదీ నుంచి సమగ్ర కుటుంబ ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. అబ్దుల్లాపూర్?మెట్? మండల పరిధిలో ఇట్టి సర్వే సుమారుగా 95 శాతం పూర్తి అయిందని వివరించారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని గ్రామపంచాయతీలలో, మీ ఆవాస ప్రాంతాల్లో ఎవరైనా సర్వే నిర్వహణకు సంబంధించిన అధికారులు మీ వద్దకు రాకున్నా ,అదేవిధంగా మీరు అందుబాటులో లేకపోవడం, మీ ఇంటికి తాళం వేసి ఉన్న సందర్భంలో గానీ సర్వేలో నమోదు కానీ కుటుంబాల వారు దయచేసి 100% సర్వే నమోదు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు .ఇందులో భాగంగా సర్వే లో ఇంకా మిగిలిన ఉన్న కుటుంబాలు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి/ మండల పరిషత్ అభివృద్ధి అధికారి, చరవాణి ద్వారా 8317679293 లేదా ప్రత్యక్షంగా సంప్రదించి మీ కుటుంబాన్ని ఇట్టి సర్వేలో నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. అదే విధంగా సమగ్ర కుటుంబ సర్వే నేడు చివరి తేదీ అని ఎంపీడీవో తెలిపారు. మండల పరిధిలో ఎవ్వరైనా కుటుంబ సర్వే వివరాలను నమోదు చేయించుకోనివారు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి మీమీ వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, లష్కర్‌గూడ పంచాయతీ కార్యదర్శి బబిత, మజీద్‌పూర్ పంచాయతీ కార్యదదర్శి రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచొద్దు : కలెక్టర్ గౌతం పోట్రు



**మొదటిపేజీ తరువాయి...**
కార్యక్రమంలో కలెక్టర్ గౌతం 67 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన అన్ని దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను ఆన్‌లైన్‌లో సక్రమంగా పొందుపరచాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.
**ఇంటింటి సర్వే పనులపై దృష్టి:** కలెక్టర్ గౌతం సమగ్ర ఇంటింటి సర్వే పనులు వేగంగా పూర్తిచేయాలని, సేకరించిన సమాచారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా ఆన్లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలు నిర్ధారిత ప్రమాణాలను అనుసరించి ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి హరి ప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కలెక్టర్ గౌతం మాట్లాడుతూ, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## నర్సరీలోనే ఎండు ముఖం

**మొదటిపేజీ తరువాయి...** లక్షల రూపాయలు వెచ్చిస్తోంది. నాటిన మొక్కలను సంరక్షించాలని ఆదేశాలు సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేసింది. ప్రధానంగా ప్రభుత్వ భూముల్లో,రోడ్లకు ఇరువైపుల ఎక్కువ మొత్తంలో మొక్కలు నాటేందుకు అధికారులు ప్రాణాళికలు సిద్ధం చేయాలని ప్రభుత్వం చెబుతూనే ఉంది.కానీ చిట్టిగిద్ద గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రభుత్వ ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయడంలేదని ఈ నర్సరీ చూస్తేనే అర్థమవుతుంది.సకాలంలో మొక్కలు నాటకపోవడంతో నర్సరీల్లోనే మొక్కలు జీవం కోల్పోతున్నాయి. వందల సంఖ్యలో మొక్కలు నర్సరీల్లోనే పెరిగి ఎండిపోవడమేంటని ఈ విషయం తెలిసిన వాళ్లు ప్రశ్నిస్తున్నారు. మొక్కలు నాటడంలో అధికారులు అలసత్వం వహించటంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నర్సరీలో ఎండిపోతున్నా ఒక్కో మొక్కకు సుమారు రూ.50 నుంచి రూ.100 వరకు పెంచేందుకు ఖర్చు అవుతున్న మొక్కలు నాటకుండా వదిలేయటంతో అధికారుల పనితీరు స్పష్టమవుతోందని ఆరోపిస్తున్నారు.ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతోనే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని మొక్కలు ఎండిపోవటానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## చిన్నారి అదృశ్యం...

### కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



: అదృశ్యమైన చిన్నారి ఫైల్ ఫోటో

తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 25): దుకాణానికి ఉప్పు కోసమని వెళ్లిన ఓ చిన్నారి అదృశ్యమైన సంఘటన కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది.ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ...కరణ్ కోట్ గ్రామానికి చెందిన బక్క లాలమ్మ మనుమరాలు స్వాతి (9) స్థానిక జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 4వ తరగతి చదువుతోంది. ఈనెల 22న సాయంత్రం 4గంటల సమయంలో ఉప్పు ప్యాకెట్ తీసుకవచ్చేందుకు సమీపంలోని కిరాణా షాపుకు వెళ్లింది. మళ్లీ ఇంటికి తిరిగిరాలేదు. మనురాలు స్వాతి కోసం లాలమ్మ గ్రామంలో వెతుకుతుండగా అదే గ్రామానికి చెందిన సామెల్ బాలికను గుర్తుతెలియని వ్యక్తులు బైకు మీద ఎక్కించుకుని వెళ్లారని తెలిపాడు. దీంతో లాలమ్మ కరణ్ కోట్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. లాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విఠల్ రెడ్డి పేర్కొన్నారు.



విచారణ చేపట్టిన పోలీసులు

# పరిగి సబ్ జైలును సందర్శించిన జిల్లా సీనియర్ సివిల్ జడ్జి డి. బి. శీతల్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 25): పరిగి సబ్ జైలును సోమవారం వికారాబాద్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (సెక్రటరీ, జిల్లా న్యాయ సేవా సంస్థ, వికారాబాద్ జిల్లా) డి. బి శీతల్ సందర్శించి ఖైదీల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జైల్లో ఖైదీల రోజువారీ దినచర్య మరియు వసతుల గురించి ఆమెకు జైలు సూపరింటెండెంట్ రాజ్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా ఖైదీలనిద్దేశించి ఆమె మాట్లాడుతూ... క్షణికావేశంలో చేసిన తప్పుల వలన మీరే కాకుండా మీ కుటుంబ సభ్యులు కుడా క్షోభ పడతారని మొదటిసారి చేసిన తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్నారు. జైలు నుండి విడుదల అయిన తర్వాత రెండవసారి జైలుకు రాకుండా సత్ప్రవర్తనతో సమాజంలో మెలగాలని కుటుంబం పైన భాద్యతతో వ్యవరించాలన్నారు. ఆర్థిక స్థోమత లేని పేద ఖైదీలకు జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచితంగా డిఫెన్స్ లాయర్ ను ఇవ్వడం మరియు బెయిల్ మంజూరు చేయించడం జరుగుతుందన్నారు.లాయర్ ను పెట్టుకునే ఆర్థిక స్థోమత లేని ఖైదీలు జిల్లా న్యాయ సేవా సంస్థ సేవలను ఉచితంగా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ లాయర్ రాము, వెంకటేష్, శ్రీనివాస్, గౌస్ పాషా మరియు జైలు సిబ్బంది విశ్వనాథరావు, శ్రీను పాల్గొన్నారు.



## పరిగి సీఐగా బాధ్యతలు స్వీకరించిన సామా శ్రీనివాస్ రెడ్డి

### ఎస్పీ, ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 25):పరిగి నూతన సీఐగా సామా శ్రీనివాస్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఇది వరకు పరిగి సీఐగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ కు డీఎస్పీగా ప్రమోషన్ రావడంతో తాండూర్ రూరల్ సీఐగా పనిచేస్తున్న సామా శ్రీనివాస్ రెడ్డి పరిగికి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజల భాగస్వామ్యంతో శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతానని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పరిగి సిఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే టి. రామ్మోహన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అదే విధంగా సీఐ శ్రీనివాస్ రెడ్డి వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు.



## ప్రజల కనీస సమస్యలను ప్రభుత్వం నెరవేర్చాలి

### ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్




వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 25): ప్రజల కనీస సమస్యలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ మహారాజ్ తెలిపారు.ధర్మ సమాజ్ పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు డిమాండ్స్ కొరకై కలెక్టర్ కార్యాలయం, ఎన్టీఆర్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ఉచిత నాణ్యమైన విద్య, ఉచిత నాణ్యమైన వైద్యం, మరియు ఉపాధి, ఒక ఎకరం భూమి, 200 గజాల లలో నాలుగు గదుల ఇల్లు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ధర్మ సమాజ పార్టీ కో కన్వీనర్లు మల్లికార్జున్, వెంకటేష్,వివిధ మండలాల కన్వీనర్లు వెంకటేష్, శేఖర్, శివ మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసిన స్పీకర్ ప్రసాద్ కుమార్

- వికారాబాద్‌లో పర్యటించాలని గవర్నర్ కోరిన స్పీకర్



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న స్పీకర్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 25): తెలంగాణ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ను రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కూతురు వివాహానికి హాజరుకావడానికి ఢిల్లీ వెళ్ళిన స్పీకర్ ప్రసాద్ కుమార్ తెలంగాణ భవన్ లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారిని కలిసి శాలువాతో కప్పి పుష్ప గుచ్ఛం అందించారు.ఈసందర్భంగా వికారాబాద్ నియోజకవర్గ విశేషాలను గవర్నర్ కు స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ వివరించారు. తెలంగాణ కాశ్మీర్ అనంతగిరి, మూసీ నది జన్మస్థానం, అనంత పద్మనాభ స్వామి దేవాలయం తమ నియోజకవర్గంలో ఉన్నాయని, సందర్శనకు రావాలని గవర్నర్ ను ఆహ్వానించారు.సభాపతి ప్రసాద్ కుమార్ ఆహ్వానానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సానుకూలంగా స్పందించారు.

## నేడు తాండూరు మండలంలో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పర్యటన...



తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (నవంబర్ 25):తాండూరు మండల పరిధిలోని గోనూరు గ్రామంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పర్యటించనున్నారు. తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి జాతీయ ఉపాధి హామీ పథకం కింద పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తాండూరు మండల పార్టీ అధ్యక్షులు జన్య నాగప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వంకాయలో ఓం



వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 25): వంకాయ లో ఓం వచ్చింది. వికారాబాద్ జిల్లా కేంద్రం, గంగారం కాలనీకి చెందిన కొత్తపల్లి మీనాక్షి ఎప్పటి మాదిరిగా సోమవారం వంకాయ కూర చేయడానికి వంకాయలు కత్తితో కోస్తుండగా ఒక వంకాయలో ఓం అని స్పష్టంగా కనిపించింది. దీంతో సంభ్రమాంశానికి గురైన మీనాక్షి వెంటనే తన సెల్ ఫోన్ లో ఫోటో తీసింది. కార్తీక మాసం చివరి సోమవారం రోజు వంకాయ లో ఓం రావడం చాలా సంతోషం కల్గించిందని ఆమె ఈ సందర్భంగా తెలిపింది.

# మున్సిపాలిటీ ఏర్పాటుతో గ్రామీణ ప్రజలు ఉపాధి కోల్పోతారు

- పేద ప్రజలపై పన్నుల భారం
- ఎవరి స్వార్థ కొరకు మున్సిపాలిటి నిర్ణయం
- ప్రజా భిప్రాయ సేకరణ తర్వాత మున్సిపాలిటీ ఏర్పాటు చేయాలి
- ఫోర్త్ సీటినా... పార్మా సీటీనా
- నలు వైపుల నుండి రోడ్లు ఉండగా కొత్తగా రోడ్డు ఎందుకు
- ప్రజలకు ఏమి చేశారని సంబురాలు
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి



కందుకూరు, మేజర్న్యూస్ ( నవంబర్ 24): కందుకూరు మండంలంలోని 16 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటిగా ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య, దీనితో పేద ప్రజలు ఉపాధి కోల్పోయి, పన్నుల భారం పడుతుందని మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం కందుకూరు మండల కేంద్రం సామ నర్సింహరెడ్డి పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సబితారెడ్డి మాట్లాడుతూ...మండలంలో ఒక వైపు భూములు కోల్పోయి ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వ మున్సిపాలిటి ఏర్పాటు దుర్మార్గమైన ఆలోచన అని,మున్సిపాలిటి ఉంటేనే అభివృద్ధి జరుగుతుంది అనుకుంటే, గత 10 సంత్సరాలలో కేసీఆర్ హయంలో మున్ని పాటిటీకు దీటుగా గ్రామ పంచాయతీలు అభివృద్ధి సాధించాయని తెలిపారు.ఒక్కో గ్రామానికి 20 కిలోమీటర్ల దూరం ఉన్న గ్రామాలను మున్సిపాలిటి పరిధిలోకి తీసుకరావడం అవగాహన రాహిత్యం అని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎంతో మంది పేద ప్రజలు ఉపాధి పొందుతున్నారని, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రావని, ఇంటి పున్నులు సంవత్సరానికి 15 వేల వరకు చెల్లించాల్సి ఉంటుందని, ఎల్ఆర్ఎస్ కట్టుకోవాలని, మిషన్ భగీరథ ద్వారా ఉచితం అందే మంచి నీరుకు పన్ను చెల్లింపు ప్రజలు భారంగా తయారు అవుతుందన్నారు. మున్సిపాలిటిగా నిర్ణయం తీసుకోవడం మీరు కొన్న ఆస్తుల విలువలు పెంచుకోవడానికే తప్ప ప్రజలకు ప్రయోజనం ఉండదని ఆరోపించారు. రాష్ట్రంలో చేవేళ్ల, మహేశ్వరం, కందుకూరు మున్సిపాటీలుగా ఏర్పాటు అభివృద్ధి కుంటుపడు తాయే కాని మా పైన కోపం ప్రజలపై చూపించవద్దని సబితారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

★ కలెక్టర్ గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల అభిప్రాయాలు తీసుకుని మున్సిపాటిపై నిర్ణయం తీసకోవాలని సబితారెడ్డి సూచించారు.

★ 11 నెలల్లో గ్రామ పంచాయతీలకు నిధులు శూన్యం

ప్రభుత్వం వచ్చి 11 నెలల్లో గ్రామ పంచాయతీల అభివృద్ధి శూన్యమని, పల్లె ప్రగతి ద్వారా అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్న గ్రామాలలో సిబ్బందికి జీతాలు, ట్రాక్టర్లల్లో డీజిల్ పోయడానికి నిధులు లేవన్నారు. ఎన్నికల ముందు కేసీఆర్ మున్సిపాలిటీలకు 270 కోట్లు మంజూరు చేస్తే వాటిని రద్దు చేశారన్నారు. ఈ ప్రాంతాల మీద కాంగ్రెస్కు చిత్త శుద్ధి లేదన్నారు.ప్రజలు చిత్తశుద్ధి ఉంటే ఎస్జీఎఫ్, ఎచ్ఎండీఏ, టీజీఐఐసీ నిధులు ఎందుకు రద్దు చేశారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రతి పక్ష ఎమ్మెల్యేపై కక్ష సాధింపు కాదని అడిగారు.

★ ఫోర్త్ సిటీనా, ఫార్మా సిటీనా ప్రజలకు తెలిపాలి

:- ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫార్మాసీటీ రద్దు చేసి రైతులు భూములు ఇస్తామన్న కాంగ్రెస్ మాట మార్చిందని,ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని చెపుతున్న ప్రభుత్వం ఫార్మా సిటీ రద్దు అయ్యిందా లేదా కోర్టు అడిగినా నేటి చెప్పక పోవడం అంతర్యాం ఏమిటన్నారు. ఫార్మా సిటీకి నలువైపుల నుండి విశాలమైన రోడ్లు ఉండగా కొత్తగా నిర్మాణం ఎందుకని ఎమ్మెల్యే ప్రశ్నించారు.

పోలీసుల బందోబస్తు పెట్టి రైతులను భయభ్రాంతులకు గురి చేస్తు సర్వే చేస్తున్నారని, రైతులకు పరిహారం ప్రకటించకుండానే సర్వే చేయడం నియంతృత్వ పాలనగా గుర్తువస్తుందన్నారు. లగచర్లలో రైతులు తిరగబడినట్లు, మిగితా ప్రాంతాలలో రైతులు ప్రభుత్వంపై తిరబడుతారని పోసుల పహరాలో పర్వే చస్తున్నారని పేర్కొన్నారు.

★ ప్రజలకు ఏమి ఇచ్చారని సంబురాలు

:- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హమీలలో ప్రజలకు ఏమి ఇచ్చారని సంబురాలు జరుపుతారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. రైతు ఋణ మాఫీ చేసినందుకా? రైతు బందు ఇచ్చినందుకా ? మహిళలకు 2500 ఇచ్చినందుకా? తులం బంగారం ఇచినందుకా ఎందుకు సంబురాలు చేస్తారో ప్రజలు చెప్పాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మార్కెర్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్,సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, డీసీసీబి డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్రెడ్డి, మాజీ డైరెక్టర్ సామ ప్రకాష్రెడ్డి, మహిళా అధ్యక్షురాలు తాంద్ర ఇందిరా దేవేందర్, నాయకులు పస్పుల పర్వతాలు,గుయ్యని సామయ్య, డిల్లీ జంగయ్య, నల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ స్ఫూర్తితో 29న దీక్షా దివస్

- నేడు పార్టీ జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశం
- హాజరు కానున్న జిల్లా ఇంచార్జ్, ఎమ్మెల్సీ మహమూద్ అలీ
- బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 25) : ఉద్యమ నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్ఫూర్తితో ఈ నెల 29న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పార్టీ జిల్లా అద్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ కార్యక్రమ విజయవంతానికి నేడు పార్టీ జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు, ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ్, ఎమ్మెల్సీ మహమూద్ అలీ రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశానికి మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణా రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య , మండల అద్యక్షుడు చీరాల రమేష్, యాచారం మాజీ జడ్పిటిసి రమేష్, మాజీ ఎంపిపిలు నర్మద, జంగమ్మ, కృపేష్, మంకు ఇందిర, నాయకులు దండేట్కర్ రవి, రఘుపతి, జంగారెడ్డి, వనపర్తి బద్రినాథ్ గుప్తా, ఎండీ జానీపాషా, పున్నం రాము, చిందం జంగయ్య, చింతకింది విరేష్ ముదిరాజ్, నిట్టు జగదీష్, ప్రశాంత్ యాదవ్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్, మేజర్న్యూస్ (నవంబర్ 25): ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు పండించిన ప్రతి గింజ వరకు వరిధాన్యాన్ని కొనుగోలు చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రైతులు మధ్య దళారులను ఆశ్రయించి మోసపోకుండ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాము పండించిన ధాన్యం విక్రయించి మద్ధతు ధర పొందాలని కోరారు. కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో ఆమనగల్లు సింగిల్విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం సింగిల్విండో చైర్మన్ గంప వెంకటేష్, ఆమనగల్లు మార్కెట్కమిటి నూతన పాల కవర్గంతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు 2025 జనవరి 10 వరకు అందుబాటులో ఉంటాయని, రైతులు తమ పంట ఉత్పత్తులను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్ధతు ధర పొందాలన్నారు. ధాన్యం తూకం వేసిన మూడు రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ యాట గీత నర్సింహ్మముదిరాజ్, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్రెడ్డి, సింగిల్విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, వివిధ గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# బరిగెల హేమలత రాజుగౌడ్ను సన్మానించిన ఈటెల



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబరు 25): తుక్కుగూడ మున్సిపల్ ఛైర్ పర్సన్ బరిగెల హేమలతరాజు గౌడ్ను ,కౌన్సిలర్లను మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సోమవారం తుక్కు గూడ మున్సిపల్ కార్యాయంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ల బాకీ విలాస్, రాజమోని రాజు, నాయకులు జపాల సుధాకర్, బదావత్ శ్రీనివాస్ నాయక్, బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు బరిగెల రాకేష్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎమ్సి నూతన చైర్మన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డిని సత్కారం



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న ఏఎమ్సి నూతన చైర్మన్, పాలకవర్గసభ్యులు

కడ్తాల్, మేజర్న్యూస్ (నవంబర్ 25): ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్కమిటి నూతన చైర్మన్గాని యమితులైన యాట గీతనర్సింహ్మ ఆధ్వర్యంలో మార్కెట్కమిటి నూతన పాలకవర్గ సభ్యులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్ తెలిపారు. ఈమేరకు సోమవారం హైద్రాబాద్లోని ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసి శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన వివరించారు. ఎమ్మెల్యేను సత్కరించినవారిలో ఏఎమ్సి చైర్మన్ యాట గీత, వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్రెడ్డి, డైరెక్టర్లు అజీమ్, వెంకట్రెడ్డి, శ్రీశైలం, రవీందర్, నరేష్, రమేష్, శామ్, జగదీష్, యాదయ్య, సంపత్, పాండు రంగయ్య తదితరులు ఉన్నట్లు యాట నర్సింహ్మముదిరాజ్ తెలిపారు.

# మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ నేత రాజుగౌడ్ ఆర్ధిక సహాయం



మాడ్గుల, మేజర్న్యూస్ (నవంబర్ 25): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన దోనాదుల యాదయ్య గతకొంత కాలంగా ఆనారోగ్యంతో బాదపడుతూ ఇటీవలే మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న భారత రాష్ట్రసమితి మండల నాయకులు పాలకూర్ల రాజుగౌడ్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి మృతుడి కుటుంబీకులను పరామర్శించి 3వేల రూపాయల ఆర్ధిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించినవారిలో తాజా మాజీ వార్డుసభ్యులు పులికంటి మహేష్, పాలకూర్ల వెంకటయ్యగౌడ్,, బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య, గ్రామస్థులు, నాయకులు చాట్ల యాదయ్య, బండ శ్రీను, బొల్లు కిట్టు, సాటు మహేష్ వడ్డమోని శేఖర్, గంగ జగన్, బర్రె యాదయ్య, గొడుగు రాములు, బండ శ్రీశైలం, పాలకూర్ల మహేష్ , కటిక శీను, కె.నర్సింహ్మ, సాటు అంజయ్య తదితరులున్నారు.

# సర్వేకు మరో అవకాశం : ఎంపీడీవో శైలజారెడ్డి



మహేశ్వరం,మేజర్న్యూస్ (నవంబరు25): సామా జిక ఆర్ధిక రాజకీయ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మహేశ్వరం మండంలోని అన్ని గ్రామ పంచాయితి లలో సర్వే దాదాపు పూర్తి చేయడం జరిగిందని, డోరు లాక్ ఉండి,ఏ ఇతర కారణాల చేత సర్వే కానీ అందుబాటులో లేకుండా సర్వే చేసుకోని వారు మీ పంచాయితి కార్యదర్శులను సంప్రదించా లని, మరోసారి అవకాశం ఉందని ఎంపీడీవో శైలజారెడ్డి తెలిపారు.మిస్ అయిన వారు ఈ సెల్ నెంబరు 8186962013 సంప్రందిచాలని సూచించారు. అనంతరం ఎన్యూమరెటర్లు అందుబాటులోకి వస్తారని అన్నారు.

# లగచర్ల ఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ విచారణ

● లగచర్ల ఘటనతో సంబంధంలేని వారిని విడుదల చేయాలి ● ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



ఆర్‌బీ తండాలో గిరిజన మహిళలతో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

కొడంగల్, నవంబరు 25 (మేజర్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన వికారాబాద్ జిల్లా దుద్యాల మండలంలోని లగచర్ల ఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బృందం సోమవారం విచారణ చేపట్టారు. లగచర్ల, రోటిబండ తండాలో పర్యటించి మహిళలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తమ కుటుంబ సభ్యులపై అక్రమంగా కేసులు పెట్టారని మహిళలు కమిషన్ ముందు వాపోయారు. ఫార్మా విషయంపై కొడంగల్‌కు సీఎం వచ్చిన సమయంలో కలిసేందుకు వెళితే పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారన్నారు. ఫార్మా వద్దని జిల్లా కలెక్టర్, కడా అధికారికి వినతి పత్రాలు అందించామని తెలిపారు. హకీంపేట్ ఏపీజీవీబీ బ్యాంకుకు పంట రుణాల కోసం వెళితే మీ భూములు ఫార్మా భూ సేకరణలో పోయాయని, రుణాలు ఇవ్వలేమని అధికారులు తెలిపారన్నారు. అధికారులపై దాడి సంఘటనలో సంబంధం లేని వారిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పూర్వీకుల నుంచి భూములను నమ్ముకొని జీవిస్తున్నామని, భూములు ఇచ్చేది లేదని తెలిపారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ భయపడొద్దని, కమిషన్ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. లగచర్లలో అధికారులపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని, దాడికి పాల్పడిన వారిని చట్టరీత్యా శిక్షించాలన్నారు. దాడితో సంబంధం లేని అమాయక గిరిజనులను అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. వారిపై నమోదు చేసిన కేసులను రద్దు చేయాలని ఎస్పీకి ఆదేశాలిస్తున్నట్లు తెలిపారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం గ్రామాల్లో నోటీసులతో చాటింపు వేసి గ్రామ సభలు నిర్వహించి రైతుల అభీష్టం మేరకు సమస్యను పరిష్కరించాలన్నారు.

**లగచర్ల ఘటనపై కడా అధికారితో ఎన్‌హెచ్‌ఆర్‌సీ వివరాల సేకరణ**

లగచర్లలో అధికారులపై దాడి సంఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ విచారణ చేపట్టింది. కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో సోమవారం కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డితో ఎన్‌హెచ్‌ఆర్‌సీ న్యాయవిభాగం డిప్యూటీ రిజిస్ట్రార్ ముకేశ్, ఇన్‌స్పెక్టర్‌లు ప్రకాశ్‌శర్మ, రోహిత్‌లు వివరాలు సేకరించారు. ఘటన జరిగిన రోజు అర్ధరాత్రి విద్యుత్ సరఫరాను ఎవరి ఆదేశాల మేరకు నిలిపి వేశారని ఏడీ అర్జున్, తాండూర్ డీఈ భానుప్రసాద్‌లతో అడిగి తెలుసుకున్నారు. విచారణతో సమగ్ర నివేదికను మానవహక్కుల కమిషన్‌కు అందించన్నుట్లు వారు తెలిపారు.

**అమాయక గిరిజనులను ఇబ్బందులకు గురి చేయొద్దు**

లగచర్ల ఘటనలో అమాయక గిరిజనులను ఇబ్బందులకు గురి చేయొద్దని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. లగచర్లలో పర్యటించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు ఆయన వినతి పత్రం అందించారు. రైతుల అభీష్టం లేకుండా భూములు సేకరించొద్దు అన్నారు. దాడితో సంబంధం లేని అమాయక గిరిజనులపై కేసులను కొట్టి వేస్తూ విడుదల చేయాలని కోరారు.



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం ఇస్తున్న గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్‌నాయక్

# మేడ్చల్ జిల్లా నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

● జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎం.రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 25): నిరుద్యోగ యువత కోసం, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో 2024 నవంబర్ 27వ తేదీ బుధవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లాలోని అల్వాల్ గవర్నమెంట్ ఐటీఐ కళాశాలలో జాబ్ మేళా జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీమతి ఎం. రాధిక చెప్పారు. జాబ్ మేళాలో అపోలో ఫార్మసీ కంపెనీ ద్వారా వివిధ ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. ఫార్మసిస్ట్ ఖాళీలు 30 ఉన్నాయి, వీటికి డి.ఫార్మ్, బి.ఫార్మ్, ఎం.ఫార్మ్ (విత్ పిసిఐ) అర్హతలు ఉండాలి. జీతం ?16,300 నుండి 25,000/- సీటీసీ మంత్లీగా ఉంటుంది. ట్రైనీ ఫార్మసిస్ట్ పోస్టులకు 20 ఖాళీలు ఉన్నాయి, వీటికి డి.ఫార్మ్, బి.ఫార్మ్, ఎం.ఫార్మ్ (విదౌట్ పిసిఐ) అర్హత ఉండాలి. జీతం 14,800 నుండి 20,000/- సీటీసీ మంత్లీగా ఉంటుంది. ఫార్మసీ అసిస్టెంట్ ఖాళీలు 20 ఉన్నాయి, వీటికి ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ అర్హత ఉండాలి. జీతం 14,700 నుండి 20,000/- సీటీసీ మంత్లీగా ఉంటుంది. రిటైల్ ట్రైనీ అసోసియేట్ ఖాళీలు 30 ఉన్నాయి, వీటికి ఎస్ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ అర్హత ఉండాలి. జీతం 11,000/- మంత్లీగా ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు. డీఈఈటీ.జీఓవి.ఇన్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకొని హాజరు కావచ్చు. ఇంటర్వ్యూలు కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులచే జరుగుతాయి. మరింత సమాచారం కోసం 9866465024, 7386809422 నంబర్లను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి ఎం.రాధిక పేర్కొన్నారు.

# తాండూరు నుంచి బీసీల సమర భేరికి గర్జిస్తూ బయలు దేరిని బీసీ నేతలు

● బీసీ నేత రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వెళ్లిన నేతలు




తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 25): హైదరాబాద్ నగరంలోని రవీంద్ర భారతి లో సోమవారం నాడు జరిగిన బీసీ ల సమర భేరి సభకు తాండూరు నుండి బీసీ సంఘాల నేతలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు జాతీయ బీసీ సంఘం కార్య వర్గ సభ్యులు కె. రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వెళ్లారు బీసీ ల రాజ్యాధికారం కోసం బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య అధ్యక్షతన సమర భేరి సభ జరుగుతున్న విషయం తెలిసిందే ఈ సందర్భంగా బీసీ నేత రాజ్ కుమార్ మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తాం అని అన్నారు సమస్యల సాధన కోసం ఉద్యమించి సాధించుకుంటాం అని ఆయన అన్నారు తమ సమస్య ల సాధన కొరకు బీసీలు అందరు ముందుకు రావాలి అని రాజ్ కుమార్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా మహిళ నాయకురాలు శ్రీమతి మధులత శ్రీనివాస్ చారి, అనిత, సయ్యద్ సుకుర్, లక్ష్మ న్ చారి, గద్దం వెంకటేష్ తో పాటు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడ్చెల్ జిల్లాలో ప్రజా పాలన కళాయాత్ర

● ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రచారం



ప్రజా పాలన కళాయాత్రలో కళాకారులు

మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 25): తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024" లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా 'తెలంగాణ సాంస్కృతిక సారథి' కళాకారుల రెండు బృందాలు "ప్రజా పాలన కళాయాత్ర సోమవారం నిర్వహించాయి. ఇందులో భాగంగా మూడు చింతలపల్లి మండలం నాగిశెట్టి పల్లి, కేశవరం మరియు కొల్తూ ర్ గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలతో పాటు మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని రాయిలాపూర్, మేడ్చల్, ఆద్రెల్లి గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ బట్టు నాగిరెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. "ప్రజా పాలన కళాయాత్ర ద్వారా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల ప్రాధా న్యతను ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది.

# పశువులకు గర్భకోశ నివారణ వైద్య శిబిరం



పశువులకు గర్భకోశ నివారణవైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ శంకర్‌నాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 25): పశువులు ఆరోగ్యవంతంగా ఉండి సరైన సమయంలో ఎదకు వస్తే పశు సంపద పెరిగేందుకు అవకాశం ఉంటుందని కొడంగల్ పశువైద్యాధికారి నోహ్ అన్నారు. సోమవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్‌లో నిర్వహించిన వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ శంకర్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి నోహ్ మాట్లాడుతూ పశు సంతతిని అభివృద్ధి పర్చుకుకునేం దుకు గర్భకోశ వ్యాధి నివారణ చేయించాలని సూచించారు. అనంతరం పశువులకు మినరల్ మిక్చర్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువై ద్యులు పరమేశ్, సిబ్బంది వెంకటయ్య, జేఈవో శేఖర్, వీఏ సూర్యనారాయణ, విజయ్, గోపాలమిత్రలు రఘురామకృష్ణ, శివ, వెంకటయ్య, రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ




స్వయం పరిపాలనలో పాల్గొన్న విద్యార్థులతో ఎంపీడీవో ఉషశ్రీ, ఉపాధ్యాయులు

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 25): కొడంగల్ మండల పరిధిలోని హుస్సేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సోమవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవోగా శ్రుతి, ఎంఈవోగా శివరాజ్, హెచ్ఎంగా యూసుఫుద్దీన్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్‌గా అవంతిక, ఉపాధ్యాయులుగా అక్షయ, శిరీష, రాధిక, వైష్ణవి వ్యవహరించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో ఉషశ్రీ విద్యార్థులను అభినందించారు. స్వయం పరిపాలనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఇల్లూరి క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య, పంచాయతీ కార్యదర్శి కొండన్న పాల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన సబ్ కలెక్టర్



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 25): కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత, యుపీయూపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలను తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలల్లోని రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం పౌష్టికరమైన, శుభ్రతతో వడ్డించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. సబ్ కలెక్టర్ వెంబడి కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్ తదితరులు ఉన్నారు.

# బీజేఎంసీలో భౌ.. భౌ.. ల భయం

- అదుపు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు
- గుంపులు గుంపులుగా తిరుగుతూ బెంబేలెత్తిస్తున్న శునకాలు
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 25) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వీధికుక్కల బెడద తీవ్రమైంది. వాటిని అదుపు చేసేవారు లేకపోవడంతో నిత్యం ఏదో ఒక చోట వీధికుక్కలు దాడులకు తెగబడుతున్నాయి. వీధికుక్కల భయంతో తల్లిదండ్రులు చిన్నారులను వీధుల్లో పంపాలంటేనే భయపడాల్సిన దుస్థితి నెలకొందని వివరించారు. వీధుల్లోనుంచి చిన్నారులు, వృద్ధులు నడుచుకుంటూ వెళ్తుంటే మూకుమ్మడిగా ఒకసారిగా దాడికి తెగబడుతున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని వెంబడించి మరీ కరుస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులపై వెంబడించే క్రమంలో వాహనదారులు అదుపుతప్పి కింద పడి ప్రమాదాల భారీన పడుతున్నారు.

వీధికుక్కలను నియంత్రించే మున్సిపల్ అధికారులు విఫలం కావడంతో కార్పోరేషన్ పరిధిలోని ప్రతి వీధిలో పదుల సంఖ్యలో వీధికుక్కలు ఉంటున్నాయి. వీధికుక్కల నియంత్రణకు కూని ఆపరేషన్లు చేసేందుకు ప్రతి సంవత్సరం లక్షల రూపాయల నిధులు కేటాయిస్తున్నప్పటికీ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని కార్పోరేషన్ ప్రజలు బాహటంగానే ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకొని కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### వీధికుక్కలను అదుపు చేయడంలో అధికారుల విఫలం

– ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యుడు రాధాకృష్ణ



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో వీధికుక్కలను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని మండిపడ్డారు. వీధికుక్కలను కార్పోరేషన్ అధికారులు కార్పోరేషన్ పరిధిలోని ఒక రెండు ఎకరాల ఖాళీ ప్రదేశాన్ని వీధికుక్కలకు కేటాయించి, ఆ స్థలం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. కార్పోరేషన్‌లో ఉన్న వీదికుక్కలను ఆ ఖాళీ ప్రదేశాల్లో ఉంచి అక్కడ వాటికి ఆహార పదార్థాలను ఏర్పాటు చేస్తే కార్పోరేషన్‌లో నియంత్రించవ చ్చని సూచించారు.

# కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ ఎంవివి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేత




మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 25) : కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్యంగా ప్రతిఘటించాలని ప్రజా సంఘాల నాయకులు రావుల జంగయ్య, పోచమోని కృష్ణ, కాళ్ల జంగయ్య అన్నారు. సోమవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ ఎంవివి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవంభిస్తుందన్నారు. కార్మిక చట్టాల సవరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నేడు నిర్వహించే నిరసన కార్యక్రమాలలో అన్ని రంగాల కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గ్యార పాండు, రైతు సంఘం నాయకులు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బాలుడి మృతి



ప్రమాదంలో మృతిచెందిన బాలుడు జమాల్

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 25): ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామానికి చెందిన మహ్మద్ జమాల్ (14) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మొగిలిగిద్ద గ్రామంలోని బస్టాండ్ వద్ద అతివేగంగా వచ్చిన టిప్పర్ వాహనం ఏపీ31టీఈ2189 ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో వాహనంపై ఉన్న జమాల్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ అక్కడి నుండి పరారయ్యాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పట్టణ సీఐ విజయ్‌కుమార్ వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు.

# బుగ్గజాతరకు కొనసాగుతన్న భక్తుల రద్దీ

- బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి
- కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో బారీగా తరలివస్తున్న భక్తులు



రామలింగేశ్వర స్వామిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి

మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 25) : బుగ్గజాతర ఉత్సవాలకు భక్తుల రద్దీ కొనసాగుతుంది. కార్తీకమాసం చివరి సోమవారం కావడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏటా కార్తీకమాసంలో బుగ్గ రామలింగేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా విచ్చేసి దర్శించుకుంటానని, స్వామి వారిని దర్శించుకోవడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తు వెంకట రమణారెడ్డి, యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, మండల అద్యక్షుడు చీరాల రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, మాజీ ఎంపీపీలు నర్మద, జంగమ్మ, కృపేష్, మంకు ఇందిర, నాయకులు దండేట్కర్ రవి, రఘుపతి, జంగారెడ్డి, వనపర్తి బద్రినాథ్ గుప్తా, ఎండీ జానీపాషా, పున్నం రాము, చిందం జంగయ్య, చింతకింది విరేష్ ముదిరాజ్, నిట్టు జగదీష్, ప్రశాంత్ యాదవ్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# సమగ్ర ఇంటింటి సర్వే వివరాల కోసం ప్రత్యేక కంట్రోల్‌రూం

- బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 25) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వేలో వివరాలు తెలియజేయని వారు తమ వివరాలను నమోదు చేయించుకు నేందుకు అవకాశాన్ని కల్పిస్తున్నామ ని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర వెల్లడించారు. సోమవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. బీజేఎంసీలో సర్వే వివరాలు నమోదు చేయించుకోని వారికి ప్రభుత్వం చక్కటి అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. అందులో భాగంగా ఈ నెల 26 వ తేదీలోపు ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్‌కు వివరాలు తెలియజేయాలన్నారు. లేని యెడల కార్పోరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం 7981235771, 8500449269 టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేసి వివరాలు సమర్పించాలని కోరారు.

# బీజేఎంసీలో సర్వేపై ఎన్యుమరేటర్లతో సమావేశం

- పాల్గొని పలు సూచనలు చేసిన కమిషనర్ శరత్‌చంద్ర



గండిపేట్, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 25) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లపై సోమవారం చర్చించారు. ఈ మేరకు కార్పోరేషన్ పరిధిలోని కాళిమందిర్ వీరభద్ర ఫంక్షన్ హాల్లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వివరిం చారు. ఎన్యుమరేటర్లు హౌస్ లిస్టింగ్ చేసిన కుటుంబాల సంఖ్య, ఎన్యుమరేషన్ ప్రక్రియ పిర్తి చేసిన కుటుంబాల సంఖ్య, వివిధ కారణాల వల్ల ఎన్యుమరేషన్‌కు సంబంధించిన సమాచారం ఇవ్వడానికి నిరాకరించి కుటుంబ యజమానుల వివరాల గురించి ఎన్యుమరేటర్లతో చర్చించామన్నారు. ఎన్యుమరేషన్ చేసిన ఫారాలను సూపర్ వైజర్ ఆఫీసర్లు ధృవీకరించి దగ్గరుండి డేటా ఎంట్రీ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, మేనేజర్ ఈ.మంజులత, సూపర్ వైజర్ ఆఫీసర్లు, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# గిరి ప్రదక్షిణకు విశేష స్పందన ...

## తరలి వచ్చిన వేలాది భక్తులు



వికారాబాద్, మేజర్ న్యూస్ ( నవంబర్ 25):ప్రతీ సంవత్సరం హిందూ జనశక్తి మాణిక్ ప్రభు సంస్థాన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే అనంత గిరి ప్రదక్షిణకు విశేష మైన స్పందన వచ్చింది.ఈ కార్యక్రమానికి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు. మాణిక్ ప్రభు సంస్థాన్ బాల మార్తాండ మహరాజ్, అనంతగిరి పరిరక్షణ సమితి సభ్యులు, హిందూ జనశక్తి నాయకులతో ఈ యాత్ర ఉదయం సమయం 5: గంటలకు రాజీవ్ నగర్‌లోని భవానీ మాత ఆలయం నుండి ప్రారంభమైన గిరి ప్రదక్షిణ మేకల గండి నండి శుభం ఫంక్షన్ హాలు, గోదుమ గూడా మీదుగా జైదు పల్లి,కేరెల్లి సత్యసాయి కేంద్రం వరకు చేరుకుంది. అక్కడి నుండి భక్తుల భజనల మధ్య బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయానికి యాత్ర చేరుకుంది. భక్తులు స్వామి వారి ఆలయంలో సామూహిక భజనలు నిర్వహించారు. అనంతరం అన్న వితరణలో పాల్గోన్నారు. అనంతరం బండ భావి హనుమాన్ ఆలయం మీదుగా అనంత పద్మనాభ స్వామి ఆలయం చేరుకుని యాత్ర ముగిసింది. ఈ గిరి ప్రదక్షిణ యాత్రకు ఎమ్మెల్యే కాలే యాదయ్య , మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మునిసిపల్ చైర్మన్ చిగుళ్ళపల్లి రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హిందూ జన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, హిందూ జనశక్తి రంగారెడ్డి జిల్లా లీగల్ సెల్ కన్వినర్ మాధవ రెడ్డి, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు టి.సదానంద రెడ్డి,అనంత గిరి పరిరక్షణ సమితి సభ్యులు అమ్రాది నర్సింలు, కొత్తగడి అంజిరెడ్డి, శ్రీదర్ రెడ్డి, నరోత్తం రెడ్డి, డాక్టర్ రాజశేఖర్, గడిగే శివరాజ్, యాదగిరి, మోహన్ రెడ్డి, విజయ లక్ష్మి, మాధవి తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం మహాధానం

- అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది
- ఉపాధ్యాయులు సి.తిరుపతయ్య, సి.రవి బాబు



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 25)ః అన్ని దానాల కన్నా అన్న దానం మహాధానం అని ఉపాధ్యాయులు సి.తిరుపతయ్య,సి. రవి బాబు అన్నారు. కార్తీక మాస చివరి సోమవారం పురస్కరించుకొని దోమ మండల కేంద్రంలోని శివాలయంలో ఆ ముక్కంటి ఈశ్వరుడికి భక్తులు ఉదయాన్నే పంచామృతాలతో,రుద్రాభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అన్న దాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అనంతరం మాట్లాడుతూ పరమేశ్వరుడికి అతి ప్రీతి కరమైన మాసం కార్తీక మాసం అన్నారు.ప్రతి ఒక్కరు దైవ చింతన అలవర్చుకోవాలని,కార్తీక మాసంలో మహా దేవుణ్ణి కొలిచి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈడిగి రమేష్ గౌడ్, అర్చకులు గౌర్వార్ రాఘవేందర్ రావ్, దాసరి రాజేందర్, దొడ్ల శ్రీనివాస్ రెడ్డి,సి.రవి బాబు,బస్వరాజ్, బుగ్గయ్య,అంజిబాబు,ఈడిగి యాదయ్య, పండుగల నర్సిములు,చక్రధర్ రెడ్డి, చిరు, నర్సిములు,ఈడిగి అశోక్, బి.వెంకటయ్య, సి.వెంకటయ్య,కుమ్మరి రాజు,బండి సాయిలు,పండుగల చిట్టెమ్మ,కొల్లూరు,మాధవి,అంజుల, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ గౌతం

## పౌష్టిక ఆహారం కోసం ప్రత్యేక సూచనలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే మిడ్ డే మీల్స్ తయారీ కేంద్రాన్ని సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతం తనిఖీ చేశారు. ఉప్పల్లోని మన్నా ట్రస్ట్ ద్వారా ప్రతిరోజూ 80,000 మంది విద్యార్థులకు మిడ్ - డే మీల్స్ వండి ప్యాక్ చేసి పంపిణీ చేసే కేంద్రాన్ని పరిశీలించారు. భోజనం తయారీ విభాగం, స్టోరేజ్ రూమ్, గోడౌన్‌లను నిశితంగా పరిశీలించిన కలెక్టర్, భోజనం తయారీ ప్రక్రియపై కేంద్ర నిర్వాహకులు రమణారెడ్డిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు పౌష్టికమైన, రుచికరమైన ఆహారం అందించాల్సిన ప్రాముఖ్యతను కలెక్టర్ వివరించారు.

**సూచనలు:**

వంట సామాగ్రి నాణ్యతగా ఉండాలని, ఎక్స్పైరీ డేట్ చెక్ చేయాలని సూచించారు.వంట సామాగ్రిని తడి లేకుండా జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ తహసిల్దారు వాణి, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సర్వే డేటా ఎంట్రీని ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



**అధికారులతో మాట్లాడుతున్న అదనపుకలెక్టర్ సుధీర్**

పూడూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి, కులగణన, సమగ్ర సర్వే ఆన్ లైన్ డేటా ఎంట్రీ ని ఎలాంటి తప్పులకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను నమోదు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. సోమవారం పూడూర్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియ ను సునిశితంగా పరిశీలించారు. డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలని అన్నారు.సర్వే డేటా ఎంట్రీ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్లైన్‌లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈప్రక్రియ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలోసర్వే కు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తి చేసిన పత్రాలు స్ట్రాంగ్ రూమ్‌లో చాలా జాగ్రతగా బాక్స్‌లో భద్రపరిచిన వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డి పి ఓ పూడూర్ స్పెషల్ అధికారి జయసుధ, ఏం పి డి ఓ పాండు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యాలాల నూతన ఎస్ఐగా గిరి




యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః మండలం పోలీసుస్టేషన్ లో నూతన ఎస్ఐగా గిరి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి యాలాల మండలానికి బదిలీపై వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ గిరి మాట్లాడు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని, నిషేధిత గుట్కా,గంజాయి విక్రయాల అక్రమ ఇసుక అరికడతామని,దానితో పాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈ వ్ టీజింగ్, పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఆపద సమయంలో డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్ఐ తెలిపారు. నూతన ఎస్ఐ గిరికి తోటి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ శంకర్ వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయనికి అటాచ్ చేశారు.

# యాలాల నూతన ఎస్ఐ గిరికి సన్మానం




యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః మండల పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ గిరిని ఘనంగా పేరి రాజేందర్ రెడ్డి,మాజీ కోఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా ఆధ్వర్యంలో సోమవారం వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో బాగా పనిచేసి మండల ప్రజలకు మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాండూరు ఏఎంసి డైరెక్టర్ గోనెగరి శ్రీనివాస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, కార్యదర్శి హైమద్, సహాయ కార్య దర్శి గొల్ల చందు అధ్యక్షులు అశోక్ నాయి, తదితరులు పాల్గొన్నారు.

## సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



మున్సిపల్ కమీషనర్‌తో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 25)ః సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులకు సూచించారు. సోమవారం మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాలలో డేటా ఎంట్రీ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డేటా ఎంట్రీకి సంబంధి ంచిన ఆపరేటర్లను అధికంగా నియమించుకొని డేటా ఎంట్రీని వేగవంతం చేయాలని ఆయన సూచించారు. డేటా ఎంట్రీకి గాను అదనంగా కలెక్టరేట్ నుండి కంప్యూటర్లను పొందాలని కలెక్టర్ తెలిపారు. డేటా ఎంట్రీ ప్రక్రియ ఒకే గదిలో నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని మున్సిపల్ కమిష నర్ జాకీర్ అహ్మద్‌కు కలెక్టర్ సూచించారు. ముందుగా వికారాబాద్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. డార్మెంటరీ, వంటగది, బోజన శాలలో విద్యార్థినిలకు వడ్డించే భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు పెట్టె భోజనం నాన్యత కలిగి ఉండాలని, ప్రతి రోజు మెనూ ప్రకారం రుచి కరమైన పౌష్టికహారం అందించాలని సూచించారు. ఆహార పదార్థలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు ఏది...?


Bharatha Rashtra Samithi
Manikonda Municipality, Gandipet Mandal, R.R.District

Dated the 9th Nov 2024

To
The Commissioner,
Manikonda Municipality,
Manikonda, RR District.

Sir,
Sub:- Permission for installing the statue of Dr.Baba Saheb Ambedkar ji – Request – Regarding.
...

You are aware that 26th Nov is our Constitution Day and this year being 75th Year of our Constitution Day, we intend to install the statue of the Architect of the Indian Constitution Dr.Baba Saheb Ambedkar ji either at the Ambedkar Bhavan, Puppalaguda (adjacent to G where the foundation stone was laid) or at Ambedkar Park, Tanasha Nagar, HUDA Colony. In case, if you are pleased to give permission in both the places, we will be very happy install in both the places or else please give permission at least in one place. Further, in anticipation of the permission, we are going ahead with the preparations please and request you to give permission at the earliest.

Thanking you,

Yours sincerely,

(SITARAM DHULIPALA) President | (KUMBHAGALLA DHANRAJ) Working President | (P.RUPA REDDY) President – Mahila Wing


Bharatha Rashtra Samithi
Manikonda Municipality, Gandipet Mandal, R.R.District

To
The Commissioner,
Manikonda Muncipality,
Manikonda.

Dt. 5th Nov 2024

Sir,

Sub:- Negligence in construction of Ambedkar Bhavan, Puppalaguda – Formation of way to Puppalaguda burial ground from Puppalaguda village – Request for action – Reg.

It is to bring to your kind notice that an Ambedkar Bhavan was proposed at an estimated cost of Rs.45 lakhs and foundation stone was laid for the same on 12.7.2019. But unfortunately, the building meant for the poor people of puppalaguda village In the name of the Architect of our Indian Constitution was very much neglected for the best reasons known to the Municipal Council and other than laying foundation stone nothing was moved (photo enclosed). It is nothing but ignoring the poor people of Puppalaguda village and insulting Dr.Baba Saheb Ambedkar. Hence, we request to take up the construction of Ambedkar Bhavan immediately and also not to allow any other construction in place of Ambedkar Bhavan.

Previously, the present burial ground of Puppalaguda use to have access through Puppalaguda village to burial ground straight by crossing the road. But now the access is Via BRC to Lanco Hills road and the access road is occupied by a RMC Plant, which is causing lot of inconvenience to the villagers of Puppalaguda. Hence, please take necessary action in the matter for access to the Burial ground as was there in the past and arrange to remove the RMC plant which has closed the access. Even as per PCB norms the RMC should not be continued in the middle of the residential area and the same should be closed and shifted at the earliest.

మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 25)ః 75వ భారత రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26న పురస్కరించుకొని దేశమంతా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడ పరిధిలోన భవన నిర్మాణానికి శంకుస్థాపన జరిగిన స్థలంలో ఇకటి, తానాషా నగర్ హుడా కాలనీ అంబేద్కర్ పార్కు వద్ద రెండోది డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు అనుమతి కొరకు నవంబర్ 9న మున్సిపల్ కమిషనర్‌కు అర్జీ ఇవ్వడం జరిగిందని దానిని బుట్ట దాఖలు చేసి అవమాన పరిచారని మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, కార్యనిర్వహక అధ్యక్షుడు కుంబగళ్ల ధనరాజ్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019లో 45లక్షల బడ్జెట్‌తో డా. బిఆర్ అంబేద్కర్ భవనాన్ని నిర్మించడానికి శంకుస్థాపన శిలాఫలకం ఏర్పాటుచేశారని, శంకుస్థాఫన జరిగిన చోట అంబేద్కర్ భవనంకి బదులుగా వేరోక బిల్డింగ్ కట్టుబడి అవుతుందని నే పద్యంలో అందుకు పూర్తి భాద్యులు కిమషనర్‌ను పరిగణిస్తూ మునుముందు తలపెట్టబోయే కార్యాచరణకు సంసిద్దం కావాలని ప్రజలను కొరారు. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు బదులు అర్జి దరిమిలా దర్యాప్తు చేస్తే నిధులతో అంబేద్కర్ భవనం ముదు వేరే బిల్డింగ్ కట్టడానికి నిర్ణయించినందున తనకు పాత విషయాలు ఏమి తెలియవని కమిషనర్ చేప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. పుప్పాలగూడ వాసులు ఏకమై జరుగుతున్న పరిణామాలను ఎదుర్కొవలసిన అవసరం ఉందని అన్నారు.

## జిల్లాలోని 1007 పాఠశాలలకు ఫెసిలిటేషన్ గ్రాంట్స్ విడుదల



వికారాబాద్ జిల్లా కలెక్టర్‌ప్రతీక జైన్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 25)ః వికారాబాద్ జిల్లాలో ఉన్నటువంటి (1007) ప్రభుత్వ, స్థానిక సంస్థ మరియు ఆదర్శ పాఠశాలల పారిశుధ్య కార్యక్రమాల నిమిత్తమై తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం మూడు నెలలకు గాను రూ.1,68,93,000 నిధులు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. ఈ నిధులను పైన పేర్కొన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా పాఠశాలల్లోని పరిసర ప్రాంతాలు మరియు మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ఉండాల్సిన బాధ్యత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పైన ఉంటుందన్నారు.

## ఐక్యమత్యంగా పోరాడుదాం రాజ్యాధికారాన్ని సాధిద్దాం

● ఆర్ కృష్ణయ్యకు మద్దతుగా నిలబడదాం ● బీసీల సమరభేరిలో రాజ్ కుమార్ కందుకూరి




తాండూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః కులాలు రాజకీయ పార్టీలు పక్కన పెట్టి బీసీలంతా ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఉద్యమిస్తే రాబోయే రోజుల్లో బీసీలదే అని జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతి లో జరిగిన బీసీల సమరభేరి కార్యక్రమంలో సభను ఉద్దేశించి మాట్లాడారు. రాజకీయ పార్టీలు కులాలు, మతాలు అన్ని పక్కనపెట్టి ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో ఉద్యమిస్తే కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు జనాభా దామాషా ప్రకారం అవకాశం కల్పిస్తుందని తెలంగాణ ఉద్యమం తర్వాత బలమైన ఉద్యమం కేవలం బీసీల రాజకీయ పోరాట ఉద్యమమని అందుకు అనుగుణంగా అన్ని వర్గాల వారు బీసీ ఉద్యమంలో పాలు పంచుకోవాలని కోరారు. హైదరాబాద్ బయలుదేరిన వారిలో రాష్ట్ర నాయకులు సయ్యద్ సుకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, యాలాల్ బషీరాబాద్ పెద్దముల్ తాండూర్ మండలాలకు చెందిన అధ్యక్షులు లక్ష్మణ చారి, నరేందర్, శ్రవణ్ కుమార్, బసంత్ కుమార్, మహిళా సంఘం నాయకులు మాధవిలత, అనిత, మంజుల, నర్సమ్మ, బీసీ సంఘం నాయకులు రాము ముదిరాజ్ రమేష్, పరమేష్ బాబా గౌడ్, శంకర్, సోషల్ మీడియా ఇంచార్జ్ బసవరాజ్, యువ నాయకులు దుబాయ్ వెంకట్, శివ, పరమేష్, రమేష్, ప్రేమ్ కుమార్, దేవనూర్ శివ, గాజుల మన్నన్, ప్రకాష్ గౌడ్, నగేష్, అంబాదాస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## డిటిసి అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 25)ః వికారాబాద్‌లోని జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో 271 మంది ట్రైనీ కానిస్టేబుల్‌లకువిజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన సందర్భంగా ట్రైనీ పోలీస్ అధికారులకు శిక్షణ ఇచ్చిన అధికారులతో సోమవారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ .... డిటిసి లో 271 మందికి గాను 271 మంది ఇండోర్, ఔట్ డోర్‌తో పాటు అన్ని పరీక్షలలో ఉత్తీర్ణత అవ్వడం చాల మంచి విషయమన్నారు. సమాజం లో ఎల్లప్పుడు గురువులకు అత్యున్నత స్థానం ఉంటుందని తెలిపారు. 271 మందికి శిక్షణ అందించే అవకాశాన్ని గౌరవంగా భావించాలని ఆయన పేర్కొన్నారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అన్ని విషయాలలో శిక్షణ అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ట్రైనీ కాన్స్టేబుల్ లు క్రమశిక్షణ, సమయపాలన కల్గిన ఉత్తమమైన పోలీస్ అధికారులుగా తీర్చిదిద్దడమే శిక్షణ యొక్క ముఖ్య లక్ష్యం, అందరు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ట్రైనీ కాన్స్టేబుల్ లకు ఎక్కడ కూడ ఎలాంటి లోటు లేకుండా సాధారణ పౌరుడి నుండి అన్ని ఒడిదుడుకులను తట్టుకొని, పోలీస్ శాఖలో పని చేసే విధంగా తీర్చిదిద్దిన డీటీసీ ప్రిన్సిపల్ పీవీ. మురళీధర్‌కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు. విజయవంతంగా శిక్షణ పూర్తి అయిన సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి కి డీటీసీ ప్రిన్సిపల్ మేమంటో అందించారు. ఈ కార్యక్రమం లో డీటీసీ ప్రిన్సిపల్ పీవీ. మురళీధర్, ఏఆర్ డి.ఎస్.పి వీరేష్, సి ఎల్ఐ వెంకట్రాం, ఆర్ ఐలు అంజాత్ పాషా, దేవిడ్, ఆర్ ఎస్సై లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడా మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలు

● అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల నిర్మాణాలు
● నిబంధనలకు విరుద్దంగా సెల్లార్ల నిర్మాణాలు
● పట్టించుకోని మున్సిపల్ అధికారులు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు 25): తుక్కుగూడ పురసాలక పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా కోనసాగుతున్నాయి. నిర్మాణదారులు అనుమతులు తీసుకున్న దానిక ంటే అదనంగా అంతస్తులు నిర్మాస్తున్నారు.. మున్సిపాలిటీ కేంద్రం శ్రీశైలం జాతీయ రహదారికి ఇరువైపుల లోపల నిబంధనలకు విరుద్దంగా బహుళ అంతస్తుల నిర్మాణమే కాకుండా సెల్లార్లను నిర్మాస్తున్నారు.గత కోన్ని రోజుల నుండి అనుమతులులేకుండా సెల్లార్లు నిర్మాణాలు కోనసాగుతున్నాయి. ఇంత జరుగుతన్న మున్సిపల్ అధికారులు యాజమానులకు నోటిసులు జారీ చేసి లక్షల రూపాయాలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైన మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను కట్టండి చేసి మున్సిపల్ ఆదాయాన్ని పెంచాలని స్థానికులు కోరుచున్నారు.



తుక్కుగుడాలో అనుమతులు లేకుండా సెల్లార్ల నిర్మాణాలు

# డిసెంబర్ 4 వరకు వేసెక్టమీ పక్షోత్సవాలు

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. వెంకటరమణ




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): ఈ నెల 21.11. 2024 నుండి 4.12.2024 వేసెక్టమీ పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని డిఎం అండ్ ఎచ్‌ఓ వెంకట రమణ పేర్కొన్నారు. ఈ పక్షోత్సవాల యొక్క స్లోగన్ కుటుంబ నియంత్రణ గురించి భార్యాభర్తలు మాట్లాడుకోవడం ప్రారంభించాలని పక్షోత్సవాలలో మొదటి వారం రోజులపాటు ప్రజలకు వేసెక్టమీ మీ గురించి అవగాహన కల్పించడం, వేసెక్టమీ ఆపరేషన్లకు ప్రోత్సహించడం మరియు వ్యాసెక్టమీ ఆపరేషన్ పట్ల ప్రజలలో ఉన్న అపోహలను తొలగించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం వేసెక్టమీ ఆపరేషన్లు చేసుకోవడానికి నిర్ణయించుకున్న వారిని గుర్తించి తేది 28 నవంబర్ నుండి డిసెంబర్ 4వ తేదీ లోపు వికారాబాద్ జిల్లా ఆసుపత్రిలో వేసెక్టమీ ఆపరేషన్లు చేయించాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి కనీసం ఒక్క కేసైనా వచ్చే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని మరియు అన్ని రకాల మాతా శిశు సంరక్షణ సేవలు ఖచ్చితంగా 100% ఆన్లైన్ లో నమోదు చేయాలని సిబ్బందిని కోరారు. వచ్చే వారం నుండి జిల్లావ్యాప్తంగా ట్యూబెక్టమి ఆపరేషన్లు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ పవిత్ర, డాక్టర్ నేహ ఔఖింఖి ప్రోగ్రామ్ అధికారిని, స్టాటిస్టికల్ ఆఫీసర్ నాగమల్లేశ్వరరావు, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, హెల్త్ ఎడ్యుకేటర్ రజిత మరియు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలి

● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



ఎన్యుమరేటర్లకు వివరాలు అందిస్తున్న బిఎస్ ఆంజనేయులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 25): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ముజాహిద్ పూర్ తన నివాసంలో సర్వేలో పాల్గొని కుటుంబ వివరాలను అధికారులకు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలోని ప్రజల స్థితిగతులు తెలుస్తాయన్నారు. గతంలో ఎన్నో సర్వేలు నిర్వహించగా ఇంత పకడ్బందీగా లేవని అన్నారు. ఈ సర్వేలో పూర్తి సమాచారం ఉందని కావున ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా తమ వివరాలను ఎన్యుమరేటర్లకు తెలపాలని సూచించారు.

## లగచర్ల రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం

● గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేత



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 25): లగచర్ల రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తామని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో పర్యటించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య, సభ్యుడు రాంబాబు నాయక్ లను కలిసి లగచర్ల గ్రామంలో గిరిజన రైతులపై జరుగుతున్న అన్యాయాలపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్నటువంటి అరాచకాల గురించి వివరించారు. అమాయకమైన గిరిజనుల భూములు లాక్కుంటున్నారని ఫార్మా పేరుతో గిరిజన తండాలను నామరూపాలు లేకుండా చేస్తున్నారని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని పెద్ద ఎత్తున గిరిజనులు ప్రాణం పోయినా భూమి ఇవ్వబోమని మాకు న్యాయం జరగాలని ఆవేదనతో వేడుకున్నారు. గిరిజనులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు అంకుష్ నాయక్, రాహుల్ నాయక్, లగచర్ల రైతులు, రోటి బండ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న సేవాలాల్ జిల్లా ధర్మ జాగరణ అధ్యక్షులు కిషన్ స్వామి



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): దోమ మండల పరిధిలోని గొట్లచెల్క గ్రామ అనుబంధ పంచాయతీ గన్యా నాయక్ తండాలో లో హిర్య నాయక్ దశరథ్ నాయక్ నూతన గృహ ప్రవేశం పాల్గొన్న సేవాలల్ సేన జిల్లా ధర్మ జాగరణ అధ్యక్షులు కిషన్ స్వామిపాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు రవి నాయక్, శంకర్, భోజ్య, శివ, మహేందర్, శంకర్, పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక లక్ష బిల్వార్చన



పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 25): కార్తీక మాస చివరి సోమవారం పురస్కరించుకొని మండల పరిధిలోనీ ప్రసిద్ధ పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సామూహిక లక్ష బిల్వార్చన కార్యక్రమం ఆలయ కార్య నిర్వహణ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దశరథం, పాండుశర్మ భక్తులతో కలిసి ఉదయం గణపతి పూజతో ప్రారంభమై రామలింగేశ్వరునికి అభిషేకం నిర్వహించి లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారినీ దర్శించుకున్నారు.

## శ్రీ సద్గురు బాల మార్తండ మహారాజ్‌రితో అనంతగిరి ప్రదక్షణలో పాల్గొన్న వడ్ల నందు.



వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి వారి దర్శనం అనంతరం అన్నదానం కార్యక్రమంలో ప్రముఖులతో కలిసి వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్, జిల్లా దిశా కమిటీ మెంబెర్ వడ్ల నందు పాల్గొన్నారు. ఆయనతో పాటు స్థానికులు బీజేపి నాయకులు ఉన్నారు.

## చివరిదశకు చేరుకున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

● ఎంపీడీవో రామకృష్ణ నాయక్



డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఎంపీడీవో

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 25): ఉమ్మడి కుల్కచర్ల మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుందని కుల్కచర్ల ఎంపిడిఓ రామకృష్ణ నాయక్ తెలిపారు. సోమవారం ఎంపిడిఓ కార్యాలయంలో సబ్మిట్ చేసిన డాటా ఎంట్రీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల్కచర్ల మండలంలో 94శాతం, చౌడపూర్ మండలంలో 95శాతం సర్వే పత్రాలను సబ్మిట్ చేయడం జరిగిందని వాటిని ఎప్పటికప్పుడు కంప్యూటర్ లలో నిక్షిప్తం చేయడం జరుగుతుందని తెలిపారు.

## జనేడు... మేడ్చల్ మార్కెట్ కమిటీ, గ్రంథాలయం చైర్మన్ ప్రమాణస్వీకారం మహోత్సవం



మేడ్చల్, మేజర్ న్యూస్(నవంబర్,25): మేడ్చల్ నియోజకవర్గంలో నేడు మేడ్చల్ నిర్మల గార్డెన్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్, గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రమాణస్వీకారం మహోత్సవం ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి హాజరవుతారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పత్రికా సమావేశంలో కాంగ్రెస్ మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం తోటకూర వజ్రేష్ యాదవ్ మేడ్చల్ ఐటి కారిడార్ పనులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## బట్లచందరం గ్రామానికి నూతన బీటీ రోడ్డు

శ్రీకాంత్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): మండల పరిధిలోని బట్లచందరం గ్రామానికి గత 20 సంవత్సరాల నుండి ఆ ఊరికి మట్టి రోడ్డు ఉన్నందున ఆ గ్రామ ప్రజలు వర్షాకాలంలో చాలా ఇబ్బంది పడేవారని అది గమనించిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి తక్షణమే అది గమనించి రోడ్డు వేయించడం జరిగిందని మండల యూత్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బట్లచందారం గ్రామస్తులు తరుపున ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.



తూముకుంట మున్సిపాలిటీలోని శివాలయంలో రాష్ట్ర మాజీ ఎంపీపీల ఫోరమ్ అధ్యక్షులు బి. చంద్రశేఖర్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు **షామీర్ పేట,మేజర్ న్యూస్ (నవంబర్ 25):**

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న సీనియర్‌నాయకులు

దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): దోమ మండల కేంద్రంలోని నాల్గవ మాజీ వార్డ్ సభ్యులు డప్పు రమేష్, యాదయ్యల నూతన గృహ ప్రవేశ వేడుకల్లో మాజీ సర్పంచ్ కె.రాజిరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.పి గ్యాస్ డీలర్ విష్ణు వర్ధన్ రెడ్డి,మాజీ వార్డ్ సభ్యులు బండి సాయిలు, మైను,నరేష్, చోటు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఇఓ

- విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తప్పవని హెచ్చరిక
- మూత్రశాలలు దుర్గంధమయంగా వున్న రిషి టాలెంట్ పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ నోటీసుల జారీ


రిషి టాలెంట్ పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశీలిస్తున్న ఎంఇఓ

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 25): ఆమనగల్లు పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలను సోమవారం మండల విద్యాధికారి పాండు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని రిషి టాలెంట్ పాఠశాలను ఈనెల 11న మొదటి దఫాగా సందర్శించిన ఎంఇఓ అక్కడ విద్యార్థులకు మూత్రశాలలు దుర్గంధంతో నిండి ఉండడం, కనీసం తలుపులు కూడ లేకుండా ఉండడం చూసి మరుగుదొడ్లు, మూత్రశాలలను వెంటనే మరమ్మత్తు చేయించాలని సూచించారు. అయినప్పటికి సదరు విద్యాసంస్థ నిర్వాహకులు స్పందించకుండ అలాగే వదిలేశారు. దీంతో సోమవారం పాఠశాలను మరోమారు సందర్శించిన ఎంఇఓ పాండు మరుగుదొడ్లు, మూత్రశాలలకు మరమ్మత్తు చేయించకపోవడాన్ని గమనించి, పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు అన్ని వసతులు కల్పించారని సదరు విద్యాసంస్థ నిర్వాహకులను ఆదేశిం చారు.


పాఠశాల యాజమాన్యానికి షోకాజ్ నోటీసు అందజేస్తున్న ఎంఇఓ పాండు

అదేవిధంగా రిషి టాలెంట్ పాఠశాల యాజమాన్యం వారు అనుమతి పొందిన భవ నంలో కాకుండ మరోచోట నిబంధనలకు విరుద్ధంగా ప్రైమరీ పాఠశాలను నిర్వహి స్తున్నట్టు ఎంఇఓ గుర్తించారు.

అదే విధంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా హాస్టల్‌ను సైతం నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో గుర్తించారు. దీంతో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను, హాస్టల్ ను నిర్వహిస్తున్నందున వివరణ ఇవ్వాలని రిషి టాలెంట్ పాఠశాల యాజమాన్యంకు ఎంఇఓ షోకాజ్ నోటీస్ ను జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిషి టాలెంట్ పాఠశాలలో నెలకొన్న పరిస్థితిపై జిల్లా విద్యాధికారికి నివేదిస్తామని చెప్పారు. అదే విధంగా మండలం లోని అన్ని ప్రైవేట్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు వసతుల కల్పన, సౌకర్యాలపై తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఏడో రోజుకు చేరిన ఐక్యతా ఫౌండేషన్ కంటి వైద్య శిబిరం

- శిబిరానికి వందలాదిగా తరలివచ్చి కంటిపరీక్షలు చేయించుకుంటున్న నియోజకవర్గ ప్రజలు
- చెన్నై శంకరా నేత్రాలయ వారిచే కంటి శుక్లాల ఆపరేషన్లు, అవసరమైన వారికి ఉచితంగా అద్దాల పంపిణీ
- ఈనెల 27వరకు కొనసాగనున్నట్లు తెలిపిన ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి అద్దాలు పంపిణీ ఎక్సైజ్ సి.ఐ

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (నవంబర్ 25): ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చెన్నై శంకరా నేత్రాలయ వారిచే ఆమనగల్లు పట్టణంలోని శ్రీలక్ష్మి గార్డెన్‌లో ఈనెల 19న ప్రారంభమైన ఉచిత కంటి వైద్య శిబిరం సోమవారం 7వ రోజుకు చేరింది. ఈ శిబిరానికి కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి కంటిచూపు సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు వందలాదిగా తరలివచ్చి కంటిపరీక్షలు చేయించుకుంటున్నారు. ఈ మేరకు శిబిరాన్ని ఆమనగల్లు ఎక్సైజ్


శిబిరంలో కంటి శుక్లాల తొలగింపు ఆపరేషన్లు చేయించుకున్నవారు

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ సందర్శించి పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి సేవలను అభినంధిం చారు. అదేవిధంగా ఫౌండేషన్ సభ్యులు కసిరెడ్డి (పోలెపల్లి) శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ , టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శంకరా నేత్రాలయ వైద్యనిపుణులచే గత మూడురోజులుగా కంటి శుక్లాల తొలగింపుకు సంబంధించిన ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతున్నట్లు చెప్పారు. శిబిరంలో ఇప్పటివరకు 162మందికి కంటి శుక్లాల తొలగింపుకు ఎంపిక చే యగా 86మందికి సర్జరీలు పూర్తిచేసినట్లు వివరించారు. మిగిలిని వారికి ఈనెల 27వరకు విడతలవారిగా ఆపరేషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. గత వారం రోజులుగా కంటి వైద్య శిబిరానికి సుమారు 5వేల మందికి పైగా హాజరుకాగా 4300 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 3వేల మందికి పైగా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి చేపట్టిన ఈ కార్యాక్రమానికి నియోజకవర్గ ప్రజలందరు జేజేలు పలుకుతున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్, శివ, రమేష్ నాయక్, మల్లేష్ నాయక్, కొండల్ రెడ్డి, అభినవ్ రెడ్డి, కొండల్‌యాదవ్, మల్లయ్య, శేఖర్, యాదయ్య, శ్రీపతి, శ్రీను, మహేష్, కళ్యాణ్, వివిధ ప్రాంతాల ప్రజలు, శంకరా నేత్రాలయ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 26న హైదరాబాద్‌లో మహాధర్నా....



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 25): నవంబర్ 26న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో జరిగే మహాదర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జూజూల రుద్రకుమార్, గండిపేట మండల కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్ సోమవారం మణికొండ మున్సిపల్ కార్మికులకు కరపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి సంకీర్తన ప్రభుత్వం రైతు వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేఖ విధానాలకు పాల్పడుతున్నదని ఈ నేపద్యంలో 10 జాతీయ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కెయం మరియు వ్యవసాయ కార్మిక సంఘాలు ఐక్యంగా దేశవ్యాప్త నిరసనలకు పిలుపుని ఇచ్చాయని అన్నారు. అలాగే నవంబర్ 26న అన్ని జిల్లా మండల కేంద్రాల్లో నిరసనలకు పిలుపునిచ్చాయని అన్నారు. మున్సిపల్ లోని 65000 మంది కాంట్రాక్టర్ అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిపిట్స్ అందజేయాలని, 8గంటల పనిదినం సౌకర్యం కల్పించాలని కొరారు. వివిధ అంశాలపై జరిగే ధర్నాలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలే రాజు, చిట్టబాబు, కార్మికులు హంసమ్మ, సరళ, చంద్రకళ, రమ పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల కోసం పోరాటం చేస్తా

- ఎమ్మార్పిస్ మండల అధ్యక్షులు ఆనేగళ్ళ ఆనంద్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( నవంబర్ 25 ) : గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద ప్రజల కోసం పోరాటం చేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష పదవి ఇచ్చినందకు నేను బాధ్యత యుతంగా ఉంటానని పేర్కొన్నారు. సోమవారం ఎమ్మార్పిస్ కొందుర్గు మండల అధ్యక్షులు ఆనేగళ్ళ ఆనంద్‌ను రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నర్సింహ ఆద్వర్యంలో ఎంపిక చేశారు. కొందుర్గు మండల ఎమ్మార్పిస్ అధ్యక్షులు ఆనంద్‌ను ఉపాధ్యక్షులు వెంకటేష్,సాయిలు, బాలయ్య, సుదర్శన్, కృష్ణ, యాదయ్య, వెంకటేష్, జనరల్ సెక్రటరి రమేష్, ఆర్గనైజర్లు నరసింహ, సిద్ధు, ప్రేమ్‌కుమార్, అంజయ్య, కోశాధికారి ప్రేమ్‌కుమార్, అధికార ప్రతినిధి శ్రీను, కార్యదర్శులు నర్సింహులు, ఆంజనేయులు, చెంద్రయ్య, శ్రీను, శేఖర్, సలహాదారులు, వెంకటయ్య, చెన్నయ్య,లుపాల్గొన్నారు.


ఎమ్మార్పిస్ మండల అధ్యక్షనియామక పత్రం అందజేస్తున్న నర్సింహ

# ఘనంగా శివాలయంలో పడిపూజ

మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 25)ః మనికొండ మున్సిపల్‌లోని శివాలయంలో జరిగిన అశోక్ గురుస్వామి ఆద్వర్యంలో 18వ మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించగా మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్‌పాల్గొని ప్రత్యే పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, పురుషోత్తం, శ్వేతా రవికాంత్‌రెడ్డి, నాయకులు కిరణ్‌కుమార్, మహేష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్, ప్రభాకర్‌రెడ్డి, అశోక్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం


కృష్ణానాయకును సన్మానిస్తున్న నాయకులు

కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 25): మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన సభావత్ కృష్ణ నాయక్ ను సోమవారం నాయకులు సన్మానించారు కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు విస్లావత్ శ్రీను నాయక్, పాత్లావత్ గోపాల్ ,కేతావత్ శ్రీను, విస్లావత్ మోహన్ ,సభవత్ జైహేధర్ ,నేనావత్ లచ్చు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు జరుపలా సంతోష్, యూత్ , యూత్ అధ్యక్షుడు జాతవత్ గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరం

కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 25)

లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూర్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరం శిబిరం నిర్వహిస్తున్నట్టు క్లబ్ అధ్యక్షులు సరసాని విఠల్ రెడ్డి,సెక్రెటరీ తీగల జగదీశ్వర్ రెడ్డి, కోశాధికారి కుంచకూరి వెంకటేశ్వర్లు గుప్తా లు సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మధుమేహ అవగాహన మాసోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కందుకూరు ఎక్స్ రోడ్ నందు ఉచిత మధుమేహ నిర్ధారణ శిబిరం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో డయాబెటిస్ పరీక్షతోపాటు, వైద్య సలహాలు, బి.పి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.